DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 22-04-2026

# యువత ఫోన్‌లో... గ్రామం సమస్యల్లో

**మారుతున్న జీవన శైలి, మరుగున పడుతున్న సామాజిక బాధ్యత..!**



**గోవిందరావుపేట, ఏప్రిల్ 21 ( డి డి 9 వార్త):** యువత ఫోన్‌లో బిజీగా గడపడంతో ... గ్రామాలలోని సమస్యలను పట్టించుకునే వారే లేకుండా కనుమరుగు అవుతున్నారు. ఒకప్పుడు సాయంత్రం వేళ యువత సందడి కనిపించేది. స్వచ్ఛందంగా ముందుకు వచ్చే యువశక్తి... ఇవన్నీ ఇప్పుడు గత జ్ఞాపకాలుగా మారుతున్నాయా..?

7

# అడవిని వీడిన అన్న..

## కాల్వపెల్లికి చేరిన దామోదర్





నలభై ఏళ్ల పాటు అడవుల్లో గడిపిన మావోయిస్టు అగ్రనేత బడే దామోదర్ చివరకు తన స్వగ్రామం కాల్వపెల్లికి చేరుకోవడం హృదయాన్ని కదిలించే సంఘటనగా మారింది. ఇటీవల ప్రభుత్వానికి లొంగిపోయిన దామోదర్, తన కన్నతల్లి బత్కవ్వను చూడాలనే ఆతృతతో గ్రామానికి చేరుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. తాడ్వాయి మండలం కాల్వపెల్లికి చెందిన దామోదర్, చిన్న వయసులోనే పీపుల్స్ వార్ లో చేరి ఉద్యమంలో అడుగుపెట్టాడు. దళసభ్యుడిగా ప్రారంభమైన అతని ప్రయాణం, అంచెలంచెలుగా ఎదుగుతూ దళ కమాండర్ స్థాయికి చేరింది. అనంతరం పీపుల్స్ గెరిల్లా ఆర్మీ (PLGA)లో కీలక బాధ్యతలు చేపట్టి ఖమ్మం, కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో ఉద్యమాన్ని బలోపేతం చేశాడు.

- నలభై ఏళ్ల అడవిబాట ముగింపు
- ఇటీవల మావోయిస్టు అగ్రనేత లొంగుబాటు
- తల్లిని చూడాలనే తపనతోనే స్వగ్రామానికి అడుగులు
- "కొడుకా... లొంగిపో" – తల్లి బత్కవ్వ పిలుపే ప్రధాన కారణం
- చావుబతుకుల మధ్య తల్లి.. కొడుకు కోసం వేచిచూపులు
- కడసారి చూపుల్లో తల్లిని కలిసిన దామోదర్
- కన్నతల్లిని చూసి కన్నీళ్లు పెట్టుకున్న కొడుకు
- నలభై ఏళ్ల తర్వాత ఇంటి ముఖం చూసిన దామోదర్
- కాల్వపెల్లిలో పండుగ వాతావరణం
- గ్రామస్తులు, బంధువుల ఆత్మీయ స్వాగతం
- అడవిలో అన్న.. గ్రామంలో తనయుడు
- తల్లి ప్రేమ ముందు తలవంచిన జీవితం



2

ఏటూర్ నాగారం క్రైమ్,ఏప్రిల్ 21,(డిడి9 వార్త):



# ఎన్ టీపీసీ లో ఎఫ్ టీఎం సిబ్బందికి శిక్షణ ప్రారంభం

- నాలుగు రోజుల రిఫ్రెషర్ ప్రోగ్రామ్ ప్రారంభం
- భద్రత, ఆపరేషన్స్‌పై ప్రత్యేక దృష్టి

4

# గోదావరి తీరానికి 'హరిత' కళ

- డంపింగ్ యార్డ్ నుంచి ప్రకృతి వనం వైపు..
- దశాబ్దాల నాటి చెత్త క్లియర్.. ఐదు ఎకరాల్లో పదివేల మొక్కలు
- సారపాక - భద్రాచలం వంతెనపై వెలిగిన విద్యుత్ కాంతులు: సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

6





నలభై ఏళ్ల పాటు అడవుల్లో గడిపిన మావోయిస్టు అగ్రనేత బడే దామోదర్ చివరకు తన స్వగ్రామం కాల్వపెల్లికి చేరుకోవడం హృదయాన్ని కదిలించే సంఘటనగా మారింది. ఇటీవల ప్రభుత్వానికి లొంగిపోయిన దామోదర్, తన కన్నతల్లి బత్కవ్వను చూడాలనే ఆతృతతో గ్రామానికి చేరుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది. తాడ్వాయి మండలం కాల్వపెల్లికి చెందిన దామోదర్, చిన్న వయసులోనే పీపుల్స్ వార్ లో చేరి ఉద్యమంలో అడుగుపెట్టాడు. దళసభ్యుడిగా ప్రారంభమైన అతని ప్రయాణం, అంచెలంచెలుగా ఎదుగుతూ దళ కమాండర్ స్థాయికి చేరింది. అనంతరం పీపుల్స్ గెరిల్లా ఆర్మీ (PLGA)లో కీలక బాధ్యతలు చేపట్టి ఖమ్మం, కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో ఉద్యమాన్ని బలోపేతం చేశాడు.



# అడవిని వీడిన అన్న..



## కాల్వపెల్లికి చేరిన దామోదర్

**ఏటూర్ నాగారం క్రైమ్,ఏప్రిల్ 21,(డిడి9 వార్త):**

తండ్రి చిన్నతనంలోనే మరణించడంతో కుటుంబ బాధ్యతలు తల్లి బత్కవ్వపై పడ్డాయి. కొడుకు అడవిబాట పట్టిన తర్వాత, సంవత్సరాల తరబడి అతని కోసం ఎదురు చూసిన తల్లి, ప్రతి రోజూ ఒక ఆశతో గడిపింది. మధ్యలో జరిగిన చర్చల సమయంలో కొద్దిసేపు గ్రామానికి వచ్చిన దామోదర్, మళ్లీ అడవిలోకి వెళ్లిపోవడంతో ఆ తల్లి ఆశలు మళ్లీ నిలిచిపోయాయి. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆపరేషన్ల నేపథ్యంలో మావోయిస్టు అగ్రనేతలు వరుసగా లొంగిపోతుండగా, దామోదర్ కూడా ఆ నిర్ణయం తీసుకున్నాడు. ముఖ్యంగా తల్లి బత్కవ్వ ఆరోగ్యం క్షీణించడంతో, "కొడుకా... లొంగిపో... నన్ను చూసేందుకు రా" అనే ఆమె పిలుపు అతని మనసును కదిలించినట్లు తెలిసింది. లొంగిపోయిన అనంతరం దామోదర్ నేరుగా తన స్వగ్రామానికి చేరుకుని, చావుబతుకుల మధ్య ఉన్న తల్లిని కలుసుకున్నాడు. నాలుగు దశాబ్దాల తర్వాత కొడుకును చూసిన తల్లి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కడసారి చూపుల్లో తన పక్కన కూర్చున్న కొడుకుని చూసి ఆమె భావోద్వేగానికి లోనైంది. దామోదర్ గ్రామానికి రాగానే కాల్వపెల్లిలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో అతని ఇంటికి చేరుకుని ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఎన్నాళ్లుగానో అడవిలో ఉన్న 'అన్న'ను ప్రత్యక్షంగా చూసేందుకు ప్రజలు తరలివచ్చారు.



- నలభై ఏళ్ల అడవిబాట ముగింపు
- ఇటీవల మావోయిస్టు అగ్రనేత లొంగుబాటు
- తల్లిని చూడాలనే తపనతోనే స్వగ్రామానికి అడుగులు
- "కొడుకా... లొంగిపో" – తల్లి బత్కవ్వ పిలుపే ప్రధాన కారణం
- చావుబతుకుల మధ్య తల్లి.. కొడుకు కోసం వేచిచూపులు
- కడసారి చూపుల్లో తల్లిని కలిసిన దామోదర్
- కన్నతల్లిని చూసి కన్నీళ్లు పెట్టుకున్న కొడుకు
- నలభై ఏళ్ల తర్వాత ఇంటి ముఖం చూసిన దామోదర్
- కాల్వపెల్లిలో పండుగ వాతావరణం
- గ్రామస్తులు, బంధువుల ఆత్మీయ స్వాగతం
- అడవిలో అన్న.. గ్రామంలో తనయుడు
- తల్లి ప్రేమ ముందు తలవంచిన జీవితం
- ఒక మనిషి జీవితంలో సగానికి మించిన సమయం...
- ఆ సమయాన్ని అంతా అడవిలో గడిపిన కొడుకు...
- చివరకు తల్లి పిలుపు వినిపించి ఇంటి ముంగిటికి చేరుకున్నాడు.కాల్వపెల్లికి చెందిన దామోదర్...
- ఒకప్పుడు సాధారణ యువకుడు...
- కానీ పరిస్థితులు, ఆలోచనలు, ఉద్యమం అతన్ని అడవిబాట పట్టించాయి.
- పీపుల్స్ వార్ నుంచి మావోయిస్టు అగ్రనేతగా ఎదిగిన అతని ప్రయాణం..

**నలభై ఏళ్ల తర్వాత ఇంటి ముఖం చూసిన దామోదర్ కథ...**

అడవిలో గడిచిన జీవితానికి ముగింపు పలుకుతూ, తల్లి ప్రేమ ముందు ప్రతి దారి చివరకు ఇంటికే చేరుతుందనే నిజాన్ని మరోసారి గుర్తు చేసింది.

# 3550 మెట్లు... 7 శనివారాలు... కేసీఆర్ కోసం భక్తి దీక్ష!

- **ఏడు శనివారాల దీక్ష పూర్తి చేసి కేసీఆర్ ఆశీర్వాదం పొందిన కోరుకంటి చందర్**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 21 (డిడి9 వార్త):**

జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ మహానాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావును కలిసిన కోరుకంటి చందర్ భక్తి, నిబద్ధతను వ్యక్తం చేశారు. మార్చి 7 నుంచి ఏప్రిల్ 18 వరకు వరుసగా ఏడు శనివారాలు తిరుమలలోని తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయంకు కాలి నడకన అలిపిరి నుంచి సన్నిధానం వరకు సుమారు 3550 మెట్లు ఎక్కి, తలనీలాలు సమర్పించి, దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుతూ ఈ దీక్ష చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ




ప్రసాదం, శాలువాను అందజేసి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు కోరుకంటి. తన రాజకీయ ప్రస్థానంలో కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దందా ఆపాలి

- **జీవో-1 అమలు చేయాలని టీఎన్ఎస్ఎఫ్ డిమాండ్**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 21 (డిడి9 వార్త):**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్-1ను కచ్చితంగా అమలు చేసి, ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల విక్రయాల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని టీఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ఎండి వాజీద్ డిమాండ్ చేశారు.

ఆయన మాట్లాడుతూ...గుర్తింపు పొందిన అన్ని ప్రైవేట్ పాఠశాలలు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఎస్సీఈఆర్టీ ప్రభుత్వ పాఠ్యపుస్తకాలనే వినియోగించాల్సి ఉండగా, అనేక పాఠశాలలు సొంత ప్రైవేట్ పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నాయని ఆరోపించారు.

ప్రభుత్వ పాఠ్యపుస్తకాల పూర్తి సెట్ రూ.500-రూ 1000లో లభిస్తే, ప్రైవేట్ పుస్తకాలకు రూ.5000 వరకు ఖర్చు అవుతోందని, దీంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి విద్యార్థికి సమానమైన, నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఒకే సిలబస్, ఒకే పుస్తకాలతోనే సమానత్వం సాధ్యమని తెలిపారు.

ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని జీవో-1 అమలు అయ్యేలా కఠిన చర్యలు తీసుకోవాలని టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు రెమ్మ సతీష్ కుమార్ కోరారు.



# రైస్ మిల్లర్ల అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

- **రైతులకు అన్యాయం ఆపాలని కట్కూరి సందీప్ డిమాండ్**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 21 (డిడి9 వార్త):**

పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్లుల్లో ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు జరుగుతున్నాయని, రైతులకు అన్యాయం జరుగుతోందని కట్కూరి సందీప్ ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైస్ మిల్ యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

జిల్లాలోని అనేక రైస్ మిల్లర్లు రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడుతున్నారని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించి రైతుల పక్షాన నిలవాలని కోరారు. రైస్ మిల్లర్ల అక్రమాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం సరైన ధర, పారదర్శక కొనుగోలు విధానం అమలు కావడం లేదని విమర్శించారు. రైస్ మిల్ల యజమాన్యాలపై వెంటనే చర్యలు తీసుకుని, రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, లేనిపక్షంలో సమస్యలు మరింత తీవ్రమవుతాయని సందీప్ తెలిపారు.



## బీజేపీ పోరాటానికి ఫలితం...

# రామగుండంలో ఎంఆర్ఓ నియామకం

- **నిరసన దీక్షకు స్పందించిన కలెక్టర్ – సమన్వయంతో పనిచేయాలన్న సంధ్యారాణి**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 21 (డిడి9 వార్త):**

రామగుండం నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీజేపీ నాయకులు చేపట్టిన పోరాటానికి ఫలితం దక్కింది. ఈ నెల 13న నిర్వహించిన నిరసన దీక్షకు స్పందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, 15న తక్షణమే ఎంఆర్ఓ నియామకానికి ఆదేశాలు జారీ చేశారు.



ఈ సందర్భంగా బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పార్టీ నాయకులతో కలిసి ఎంఆర్ఓ కార్యాలయాన్ని సందర్శించి, నూతనంగా నియమితులైన అధికారిని శాలువాతో సన్మానించి అభినందించారు.

కందుల సంధ్యారాణి మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో అధికార యంత్రాంగం చురుకుగా పనిచేయాలని, ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

ఎమ్మెల్యేలు అధికారులను అనవసర ఒత్తిళ్లకు గురి చేయకుండా ప్రజల సమస్యల పరిష్కారంలో సహకరించాలని ఆమె పేర్కొన్నారు.

ప్రజల అభ్యున్నతి, పారదర్శక పరిపాలన కోసం భవిష్యత్తులో కూడా బీజేపీ పోరాటం కొనసాగుతుందని పార్టీ నాయకులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ సిబ్బందిపై వేధింపులు

- **రక్షణ కల్పించాలని ఎమ్మెల్యేకు ఫిర్యాదు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 21 (డిడి9 వార్త):**

రామగుండం అంగన్‌వాడీ ప్రాజెక్టులో యూనియన్ పేరుతో కొందరు లీడర్లు వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ సుమారు 50 మంది టీచర్లు, ఆయాలు స్థానిక ఎమ్మెల్యే రాజ్ మక్కాన్ సింగ్‌ను కలిసి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. సస్పెన్షన్‌కు గురైన స్వర్ణలతతో పాటు కొండ తిరుమల, వెంకట రమణ, మినాహజ్ లు తమకు మద్దతు ఇవ్వాలని గత పది రోజులుగా బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు తెలిపారు. భయభ్రాంతులకు గురిచేస్తూ, లీడర్లు చెప్పిందే అమలు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కలెక్టరేట్‌కు వెళ్లినప్పుడు కూడా తమపై మాటల దాడి చేసి భయపెట్టారని బాధితులు వాపోయారు.

ఈ నలుగురు వ్యక్తుల నుంచి తమకు రక్షణ కల్పించాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు.

# ఆర్ టి సి కార్మికుల న్యాయమైన సమ్మె కు యంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు

- **యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**



**డీ డీ 9 వార్త, ములుగు :**

ది:2242026 అర్ధ రాత్రి నుంచి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్మికుల తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె లోకి వెళ్ళడానికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరి కారణం అని సమ్మె కు సంపూర్ణ మద్దతు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ద్వంద్వ విధానాన్ని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యాలయం ఓంకార్ భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు.*

తెలంగాణ సాధన ఉద్యమంలో సకల జనుల సమ్మెలో ఆర్ టి సి కార్మిక వర్గం యొక్క పాత్ర అమోఘం అని ఆ లాంటి పోరాట వర్గం యొక్క డిమాండ్లను సానుభూతి తో ప్రభుత్వమే చొరవ తీసుకుని పరిష్కారం చూపకుండా సమ్మె కు వెళ్ళే విదంగా నియంతృత్వం గా వ్యవహరించటం కనీస ప్రజాస్వామిక చర్య కాదు గత 10 సంవత్సరాల బి ఆర్ యస్ పాలనలో ఆర్ టి సి సమ్మె లు రోజుల తరబడి సాగి ఆ ప్రభుత్వం యొక్క నియంత వైఖరి వలన ఆర్ టి సి కార్మికులు గుండె లు ఆగి చని పోయిన చరిత్ర ముమ్మందు ఉంది కావున కాంగ్రెస్ ప్రభుత్వం మొండి కి పోకుండా సమ్మె నివారణ కు కార్మికుల తో తక్షణమే చర్చలు జరుపాలని, డిమాండ్సును పరిష్కారం చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది

1) ఆర్ టి సి ని ప్రభుత్వ రంగ సంస్థ గా ప్రకటించి తక్షణమే విలీన ప్రక్రియ ను పూర్తి చేయాలి

2) ఆర్ టి సి లో యూనియన్లు పునరుద్ధరణ చేసి తక్షణమే ఎన్నికలు ప్రజాస్వామ్య పద్దతుల్లో నిర్వహించాలి.

3) వేతన సవరణ, పిఆర్సీ బకాయిలు, రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి.

4) ఆర్ టి సి లో ఎలక్ట్రానిక్ బస్సులు పెంచటాన్ని తక్షణమే ఉపసంహరణ చేయాలి. వీటితో పాటు కార్మికులు పెట్టిన డిమాండ్లను మానవతా కోణంలో పరిష్కారం చేయాలని, సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.




# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి

- ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక

**డీ డీ 9 వార్త, ములుగు :**

వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రాధిక గారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలనే దృఢ సంకల్పంతో ఈ మాసం 23 నుంచి ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవులను ప్రకటించినందున వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుంచి జరిగే కార్యక్రమంలో భాగంగా ఈరోజు విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలే ముద్దు, ప్రైవేట్ పాఠశాలలు వద్దు, డబ్బులు ఎందుకు దండగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా,మన ఊరు మనబడి ,బడి మనదే బాధ్యత మనదే అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. వచ్చే జూన్ మాసంలో పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న దృష్ట్యా తప్పకుండా మేధావులందరూ, యువకులు విద్యాభిమానులు విద్యార్థుల తల్లిదండ్రులు,వివిధ కుల సంఘ నాయకులు, విద్యా అభిమానులు,ఆలోచన చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని అర్హతలు ఉన్నా ఉపాధ్యాయులు సకల సౌకర్యాలు ఉన్నందున ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థుల యొక్క భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో విద్యార్థులందరూ సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ప్రభుత్వ పాఠశాలలు ఉపయోగపడతాయని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు డి.కిరణ్ కుమార్,ఫెరోజ్,సంధ్యా రాణి,కిషోర్,చెన్నకేశవరావు,స్వప్న,సుమలత,సీఆర్పీ కుమార్ పాద్య విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# వెంకటాపూర్ లో ముగిసిన శిక్షణ తరగతులు

- సకాలంలో జనాభా లెక్కలు జరగాలి
- వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు

**డీ డీ 9 వార్త, ములుగు :**

జనాభా లెక్కలు సకాలంలో పూర్తి చేయాలని వెంకటాపూర్ తాసిల్దార్ గిరిబాబు అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో మూడు రోజులుగా జరుగుతున్న ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చేపడుతున్న జనాభా లెక్కలు పారదర్శకంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్స్ బాబురావు, ఓదెలు, రాజేష్, ఏ ఎస్ ఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# ఎన్టీపీసీ లో ఎఫ్టీఎం సిబ్బందికి శిక్షణ ప్రారంభం

- నాలుగు రోజుల రిఫ్రెషర్ ప్రోగ్రామ్ ప్రారంభం
- భద్రత, ఆపరేషన్స్‌పై ప్రత్యేక దృష్టి
- నైపుణ్యాభివృద్ధికి ఎన్టీపీసీ ముందడుగు

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 21**

**(డిడి9 వార్త):**

ఎన్టిపిసి ఎస్టిపీఎస్‌లో ఎఫ్టీఎం/ఎంజీఆర్ వ్యవస్థల సిబ్బందికి నాలుగు రోజుల రిఫ్రెషర్ మరియు డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమం సోమవారం (20 042026) ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంతా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఓ&ఎం) ముకుల్ రాయ్, జీఎం రామగుండం మనీష్ అగర్వాల్, ఏజీఎం సేఫ్టీ సుప్రకాశ్ చక్రవర్తి, హెచ్ఓహెచ్ఆర్ సాగర్ రంజన్ సాహూ తదితరులు పాల్గొని శిక్షణార్థులను ప్రోత్సహించారు. ఏప్రిల్ 20 నుంచి 23 వరకు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా సిబ్బందిలో ఆపరేషనల్ సామర్థ్యం, భద్రతా అవగాహన, నైపుణ్యాల పెంపు సాధించడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కొంకణ్ రైల్వేస్ అకాడమీకి చెందిన మేనేజర్ సూర్య శేఖర్ శిక్షకుడిగా పాల్గొని, ఆపరేషన్స్ మరియు భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై శిక్షణ అందించనున్నారు.

# పోలీస్ శాఖ పై విశ్వాసం పెంపొందించాలి

- ఎస్పీ సంకీర్త్

**భూపాలపల్లి ఏప్రిల్ 21 ( డిడి 9వార్త )**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగాసేవలు అందించాలని, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ సంకీర్త్ పేర్కొన్నారు. మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన మంగళవారం నాడు పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగాపోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడం ఈ తనిఖీ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ఈ సందర్భంగా “వన మహోత్సవం” కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం స్టేషన్ ప్రాంగణ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. అలాగే స్టేషన్‌లో



నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు.

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ గారు పేర్కొన్నారు.





# దరఖాస్తులను స్వీకరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క ..

- మంగపేట మండలం లో ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క ..

**మంగపేట ఏప్రిల్ 21డీడీ 9 వార్త**

మంగపేట మండలం లోని మల్లూరు గ్రామం లో స్వయంభూగా వెలసిన శ్రీ హేమచల లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శనంకు వెచ్చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి & స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్కకి పూర్ణకుంభంతో స్వాగతం తెలిపిన దేవస్థానం ఈఓ అర్చక సిబ్బంది అదేవిధంగా స్వామివారికి పూజలు చేసి అర్చన చేసి స్వామి వారి విశిష్ఠత (చరిత్ర ) తెలిపి తీర్థప్రసాదం అందజేసి స్వామి వారి వస్త్రాలు అందజేశారు అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమం అనంతరం గ్రామ పంచాయతీ వద్ద మల్లూరు, చుంచుపల్లి, పురేడుపల్లి, శనగకుంట, నర్సింహాసాగర్ గ్రామాలతో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమం లో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగపేట మండలం మల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమం. ప్రజల నుంచి ధరకాస్తులు స్వీకరించిన మంత్రి దనసరి అనసూయ సీతక్క అదేవిధంగా, బోర్ నర్సాపూర్ గ్రామం లో రైతుల సమస్య పట్ల రెండు కోట్ల రూపాయలతో మంజూరు చేసిన బీటి రోడ్డు ను శంకుస్థాపన చేశారు అదేవిధంగా మంగపేట, బోర్ నర్సాపురం,కోమటిపల్లి,లక్ష్మిపురం గ్రామాలన్ని కలుపుకొని మంగపేట సోసైటీ కార్యాలయం వెనుక ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమం లో పాల్గొనీ ప్రజల అర్జీలు (దరఖాస్తు ) లను స్వీకరించి అనంతరం శాంతి నగర్ గ్రామం లో ఆదివాసీ లతో భోజనం చేసి మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఈ కార్యక్రమం లో..... . జిల్లా కలెక్టర్ దివాకర , జిల్లా యస్ పి సుదీర్ రాంనాథ్ కేకెన్ , జిల్లా డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ ,గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి , రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య,డీపీవో వెంకయ్య ఎమ్మార్వో తోట రవీందర్ , ఎంపీడీఓ బద్రు నాయక్, ఎస్సై టీవీ ఆర్ సూరి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి తో పాటుగా తదితరులు పాల్గొన్నారు.....

# స్టీల్ ప్లేట్ల వినియోగం పర్యావరణ స్పృహకు నిదర్శనం

**మహాదేవపూర్ ఏప్రిల్ 21 ( డిడి 9వార్త )**



జనాభా గణన మొదటి దశ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న శిక్షకులకు భోజన సదుపాయంలో ప్లాస్టిక్ ప్లేట్లను పూర్తిగా నిషేధించి, స్టీల్ ప్లేట్లను వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యం తో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మాణిక్యం శంకరయ్య కుమారుడు శశికాంత్ జ్ఞాపకార్థం స్టీల్ ప్లేట్లను విరాళంగా అందజేశారు. ప్లాస్టిక్ ప్లేట్లు ఆరోగ్యానికి హానికరమని, వేడి అన్నం, కూర లాంటి వేడి పదార్థాలు ప్లాస్టిక్ ప్లేట్లలో వేస్తే, ప్లేట్ ఉపరితలం నుండి లక్షలాది సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు పాలీస్టైరీన్, పాలీప్రొపైలిన్, పి ఇ టి బిస్ఫినాల్, థాలేటులు వంటి విషపూరిత రసాయనాలు ఆహారంతో కలుసి శరీరంలోని హార్మోన్ల పనితీరును దెబ్బతీస్తాయి. పురుషుల్లో ఆండ్రోజెన్లను తగ్గించి, సంతానోత్పత్తి సమస్యలు, గుండె జబ్బులు వచ్చే రిస్క్ ను పెంచుతాయి. ప్లేట్లలోని మెలమైన్ విడుదలై మూత్రంలోకి వెళ్తుంది. ఎక్కువ కాలం తక్కువ మోతాదులో తీసుకున్నా కిడ్నీలో రాళ్లు వచ్చి కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ నుండి వచ్చే మైక్రో ప్లాస్టిక్స్, రసాయనాలు మానవ పేగు కణాలను విషపూరితంగా చేసి సెల్ మెంబ్రేన్ దెబ్బతీయడం, మైటోకాండ్రియా పనితీరు తగ్గించడం జరుగుతుంది. ఫలితంగా దీర్ఘకాలంలో పేగు దెబ్బతినడం,గుండెకు ప్రమాదం జరుగుతుంది. పిల్లలు, గర్భిణులు, నవజాత శిశువులపై ప్లాస్టిక్ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుందని అందుకే వాటి వినియోగాన్ని పూర్తిగా నివారించే ఉద్దేశంతో మహాదేవపూర్‌లో 'ప్లేట్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నట్లు ఈ బ్యాంకులోకి సుమారు రెండు వేల స్టీల్ ప్లేట్లు అందుబాటులోకి తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు ఎన్‌జీసీ ఉపాధ్యాయుడు మడక మధు అన్నారు భవిష్యత్తులో గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా ఈ ప్లేట్ బ్యాంకు నుండే ప్లేట్లు తీసుకొని, కార్యక్రమం అనంతరం శుభ్రపరిచి తిరిగి బ్యాంకులో జమ చేయాలని సూచించారు. మరో ఎన్‌జీసీ ఉపాధ్యాయుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంట్లో వాడే ప్లాస్టిక్ కవర్లను ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేస్తే నేల కాలుష్యాన్ని నివారించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనాబానో స్టీల్ ప్లేట్లను శిక్షకులకు అందజేశారు. ప్లేట్ బ్యాంకు ఏర్పాటుకు సర్పంచ్ అయిదు వేల రూపాయలు విరాళంగా అందించారు.

ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్ బిల్లా రఘునాథ రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మల్లూరు గ్రామంలో ఏర్పాటు-చేసిన ప్రజా దర్బార్ లో

- **మంత్రి సీతక్క ను కలిసి మెమోరాండం ఇచ్చిన**
- **మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు**

**మంగపేట ఏప్రిల్ 21డీడీ 9 వార్త**

ములుగు జిల్లా షెడ్యూల్ ఏరియా మంగపేట మండలం లోని మల్లూరు గ్రామపంచాయతీ లో ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విచ్చేసిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ను జిల్లా కలెక్టర్ ను కలిసి నరసింహ సాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామమైన శనగకుంట గ్రామానికి సిసి రోడ్లు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగ్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆదివాసి గిరిజన విద్యార్థులకు స్కూల్ బిల్డింగ్ కొరకు మరియు 2022 లో అగ్ని ప్రమాదానికి గురైనా 32 కుటుంబాలు ఉంటే అందులో 15 మందికే ఇందిరమ్మ ఇంల్లు ఇచ్చినారు మిగతా 17 మంది అగ్ని బాధితులకు కూడా ఇందిరమ్మ ఇంల్లు ఇవ్వాలని శనగకుంట గ్రామంలో నిరుపేదలైన అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రి సీతక్క ని కోరిన మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, మన్యసీమ జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, గ్రామ పెద్దలు తోలేం వెంకన్న, ఎట్టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు







## జనగామ జిల్లా TUJAC, అధ్యక్షుడిగా
# నిడిగొండ వాసి మేడ స్వామి నియామకం

**జనగామ, ఏప్రిల్ 21 (డిడి 9 వార్త బ్యూరో):**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (TUJAC) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షుడిగా మేడ స్వామికి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరి, రాష్ట్ర కమిటీ ప్రతినిధి శ్రీశైలం సమక్షంలో నియామక ప్రక్రియ జరిగింది.

ఈ సందర్భంగా మేడ స్వామి మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా ఎన్నో కేసులు, ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నిశ్వార్థంగా చేసిన తన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. MRPSతో పాటు TUJAC జనగామ జిల్లా అధ్యక్షుడిగా అదనపు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్యంగా అన్నగారు గొర్రె రమదేవి, శ్రీశైలం, గట్టగల్ల సంజీవలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తూ, కార్యకర్తల సమన్వయంతో సంస్థను మరింత బలోపేతం చేస్తానని విలేకరుల సమావేశం లో తెలియజేశారు



## రఘునాథపల్లిలో డీసీసీబీ నూతన బ్రాంచ్ ప్రారంభం

**జనగామ ఏప్రిల్ 21(డిడి 9వార్త) బ్యూరో**

రఘునాథపల్లి మండల కేంద్రంలో డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ (డీసీసీబీ) నూతన బ్రాంచ్‌ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, రైతులు, మహిళల ఆర్థికాభివృద్ధికి బ్యాంకింగ్ సేవలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. సహకార బ్యాంకులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన ఆధారమని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు విస్తరించాల్సిన అవసరం ఉందని, డీసీసీబీ సేవలు రైతులకు మరింత ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, నాబార్డ్ ప్రతినిధులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, సర్పంచ్ ఉమారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# భద్రగిరి మార్ట్ సృష్టి పై ప్రశంసల జల్లు...

- **-ఐటీడీఏ పిఓ బి రాహుల్ కు సీనియర్ ఐఏఎస్ అధికారిని శాంతి కుమారి అభినందనలు**





**భద్రాచలం ఏప్రిల్ 21 డిడి9 వార్త**

భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ ఎంతో ప్రయోజనకరమని దీని ఏర్పాటులో విశేషంగా కృషి చేసిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ అభినందనీయులని మెచ్చుకుంటూ వైస్ చైర్‌పర్సన్ మరియు డైరెక్టర్ జనరల్

డాక్టర్ ఎం.సి.ఆర్ హెచ్.ఆర్.డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ ఐటీడీఏ పీవో రాహుల్ కు ప్రశంసా పత్రం పంపించారు.

భద్రాద్రి మార్ట్ చేస్తున్న ప్రశంసనీయమైన కృషిని నేను ఈ పత్రం ద్వారా అభినందిస్తున్నట్లు తెలిపారు.

స్థానిక గిరిజన ఉత్పత్తులకు విలువను జోడించి, బ్రాండింగ్ కల్పించి, భద్రగిరి మార్ట్ ద్వారా మార్కెట్ సౌకర్యాలను కల్పించడంలో మీ చొరవ నిజంగా అభినందనీయం అన్నారు.ఈ ప్రయత్నం గిరిజన వర్గాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వారి ఉత్పత్తులను విస్తృత మార్కెట్‌లతో అనుసంధానించడం ద్వారా వారిని సాధికారులను చేస్తుందని మరియు సమగ్ర అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందని నేను నమ్ముతున్నట్లు ఆ ప్రశంస పత్రంలో పేర్కొన్నారు



## లింగాల గణపురం మండల బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా వై. కుమార్ గౌడ్ నియామకం



**జనగామ ఏప్రిల్ 21(డిడి వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండల మాజీ ఎంపీపీ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై. కుమార్ గౌడ్‌ను బీఆర్ఎస్ లింగాల గణపురం మండల ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ, పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని, కుమార్ గౌడ్ నియామకం అందుకు నిదర్శనమని తెలిపారు. కుమార్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం తన లక్ష్యమని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ బాధ్యతలు అప్పగించిన తాటికొండ రాజయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోదావరిలో గల్లంతయిన వ్యక్తి మృతదేహం లభ్యం..



**ఏప్రిల్ 21 వార్త డిడి9 వెంకటాపు-రం.**

వెంకటాపురం మండలం రామచంద్రాపురం పంచాయతీ అంకన్న గూడెం గ్రామ సమీపం లోని గోదావరి నది మడుగులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృత్యుకారుడు మునిగి మృతి చెందాడు. సేకరించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వీరాపురం పంచాయతీకి చెందిన కోయబస్తగూడెం గ్రామ నివాసి కురసం నాగేశ్వరరావు (45) తన భార్యతో కలిసి కూలి పనుల నిమిత్తం 6 నెలల క్రితం అంకన్నగూడెం గ్రామంలో నివాసం ఉంటున్నాడు. సోమవారం సాయంత్రం గ్రామ సమీపంలోని గోదావరి బండల మడుగులో చేపల వేటకు వెళ్లి లోతు ఎక్కువగా ఉండడంతో మునిగిపోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంకటాపురం పోలీసులు రాత్రి వరకు శోధించినప్పటికీ మృతదేహం లభించలేదు. మంగళవారం ఉదయం పడవలు, సహాయంతో గాలించగా మృతదేహం లభ్యం అయింది. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ ..

**ఏప్రిల్ 21 డిడి9 వార్త వెంకటా-పురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు పార్టీ ఆఫీస్ వద్ద కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన పాయం రమణ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.2,11,500 విలువగల చెక్కులను ఆరుగురు లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా పాయం రమణ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేదలకు,కష్టాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తుందని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వాళ్లకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని వేణు, ములుగు జిల్లా కార్యనిర్వహక సభ్యులు మద్దుకూరి ప్రసాద్, మంచర్ల బిక్షపతి,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'దోస్త్' ప్రవేశాలు ప్రారంభం

- **హెల్ప్ లైన్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్**
- **మే 7 వరకు మొదటి దశ రిజిస్ట్రేషన్లకు అవకాశం**
- **విద్యార్థులకు ఉచిత ప్రవేశ సేవల సౌకర్యం**



**భద్రాచలం ఏప్రిల్ 21 డిడి 9 వార్త**

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లలో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ అన్నారు. మంగళవారం నాడు డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన హెల్ప్ లైన్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 202627 విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ విద్య కోసం దోస్త్ డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ ద్వారా ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ ప్రక్రియలో మూడు దశలు ఉంటాయని అన్నారు. మొదటి దశ:రిజిస్ట్రేషన్ మే 7 వరకు (ఫీజు రూ.200), వెబ్ ఆప్షన్ మే 30 వరకు సీట్ కేటాయింపు జూన్ 14 రెండవ దశ:రిజిస్ట్రేషన్ మే 15 నుండి మే 30 వరకు (రూ.400).

మూడవ దశ:రిజిస్ట్రేషన్ మే 31 నుండి జూన్ 20 వరకు (ఫీజు రూ.400)

మొదటి దశలో విద్యార్థులు నమోదు చేసుకొని వెబ్ ఆప్షన్ ఇవ్వాలని, సీట్లు మెరిట్ ఆధారంగా కేటాయిస్తారని, రెండు, మూడు దశల్లో ఖాళీ ఉన్న సీట్లను భర్తీ చేస్తారని ఆయన అన్నారు. ఒక విద్యార్థి గరిష్టంగా 60 కళాశాలలకు వెబ్ ఆప్షన్ ఇవ్వవచ్చునని, ఎంపికైన కళాశాలలో ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి సీటును నిర్ధారించుకోవాలని, పైన పేర్కొన్న అడ్మిషన్స్ ప్రక్రియలో సాంకేతిక మరియు ఇతర సమస్యలు పరిష్కరించుటకు మా కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని, అడ్మిషన్ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా (రిజిస్ట్రేషన్ ఫీజు కాకుండా) ఈ సహాయ కేంద్రంలో చేయటం జరుగుతుందని అన్నారు. మా ప్రభుత్వ కళాశాలలో ఉచిత విద్య, నోట్ పుస్తకాలు, వసతి వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని, మహిళలకు ప్రత్యేక సదుపాయాలు కలవని అన్నారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వయం ప్రతిపత్తితో పాటు ఆధునిక సౌకర్యాలు, విశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, డిజిటల్ తరగతి గదులు, ఆర్థికంగా బలహీన వర్గాల వారికి స్కాలర్షిప్, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, ఈ కళాశాలలో చేరిన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు.





# గోదావరి తీరానికి హరిత కళ

- **డంపింగ్ యార్డ్ నుంచి ప్రకృతి వనం వైపు..**
- **దశాబ్దాల నాటి చెత్త క్లియర్.. ఐదు ఎకరాల్లో పదివేల మొక్కలు**
- **సారపాక - భద్రాచలం వంతెనపై వెలిగిన విద్యుత్ కాంతులు: సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

**భద్రాచలం ఏప్రిల్ 21 డిడి9 వార్త**

భద్రాచలంలోని గోదావరి నది ఒడ్డున ఉన్న దశాబ్దాల నాటి పురాతన చెత్త డంప్ సైటును ఐటీడీఏ పీవో బి రాహుల్ మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పనిచేసిన సమయంలో ఆయన మద్దతుతో సబ్ డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ సమగ్ర గ్రీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ప్రారంభించడంతో గోదావరి కరకట్ట ప్రదేశాలలో ప్రకృతి వనం ఏర్పాటుకు మార్గం సుమగమైనదని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు.

మంగళవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి గత సంవత్సరం గోదావరి గోదావరి కరకట్ట ప్రదేశాలలో చేపట్టిన కార్యక్రమాల గురించి ఆయన పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 2025 మరియు ఫిబ్రవరి 2026 మాసంలో ప్లాస్టిక్ వ్యర్థాలను 100 కిలోల వరకు తొలగించడం జరిగిందని అలాగే అక్టోబర్ 2025లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఐదు ఎకరాలలో పదివేల యూకలిప్టస్ మొక్కలు గ్రామపంచాయతీ సహకారంతో నాటించి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం జరిగిందని అన్నారు. నవంబర్, డిసెంబర్ 2025 మాసములో దశాబ్దాలుగా పేరుకుపోయిన చెత్తను క్లియర్ చేయడానికి భారీ యంత్రాలను మోహరించి, ఇసుక ఎక్స్ వెయిటర్ లారీలు వ్యర్థాలను గ్రామ పద్ధతిలో తొలగించడం జరిగిందని అన్నారు. క్లియర్ చేసిన భూమిని గ్రైండింగ్ చేసి ప్లాంటేషన్ కోసం సిద్ధం చేసి భద్రాచలం జిపి ద్వారా బయో రీమిడేయేషన్ ప్రయత్నంగా పదివేల యూకలిప్టస్ మొక్కలు నాటి గ్రామపంచాయతీ భద్రాచలం ద్వారా క్రమం తప్పకుండా వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారని అన్నారు.

గోదావరి ఒడ్డున ఉన్న గ్రీన్ జోన్ క్లైమ్ చేసిన వ్యర్థాల డంపింగ్ యార్డ్ నుండి కనిపించే రూపాంతరం రాబోయే రెండు మూడు సంవత్సరాలలో గోదావరి నది తీర ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యాన్ని గన్నియంగా పెంచుతుందని ప్రాంతాన్ని మరింత శుభ్రపరచడం మరియు పునర్ధరించడంలో మంచి పురోగతి సాధిస్తుందని అన్నారు.

దీని ప్రభావం వలన దశాబ్దాల నాటి చెత్త డంపింగ్ స్థలం గోదావరి పొడవున మంచి గ్రీన్ జోన్ గా రూపాంతరం చెంది పర్యావరణ సమతుల్యతను పునరుద్ధరిస్తుందని దీంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజానీకానికి ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు.

సారపాక భద్రాచలం వంతెన జాతీయ రహదారి అధికారులతో నిరంతర సమన్వయం ఫలితంగా 2026 మార్చ్ లో సారపాక భద్రాచలం వంతెన పై వీధిలైట్లు ఏర్పాటు చేయబడ్డాయని దీర్ఘకాలంగా ఉన్న ప్రజా భద్రత సమస్యను పరిష్కరించడం జరిగిందని అన్నారు. సి ఎస్ ఆర్ కార్యకలాపాల కింద ఐటీసీతో సమన్వయం చేసుకొని వంతెనకు రెండు వైపుల నుండి అప్రోచ్ రోడ్ల మధ్యస్థం పొడవునా పూల పెంపకం మరియు గ్రీన్ కవర్ పెంపుదల చేపట్టిందని, మార్చి 2026 లో పూర్తయిందని, దీని ఫలితంగా సౌందర్యం మరియు ఆకుపచ్చ కవర్ గనియంగా మెరుగుపడిందని అన్నారు. బ్రిడ్జి ఇకె ఇల్యూమీనేషన్ ద్వారా మెరుగైన రహదారి భద్రత, కీలకమైన ధమనుల రోడ్ల వెంట సౌందర్యం మరియు గ్రీన్ కవర్ తో గణనీయమైన మెరుగుదల, పరిపాలన మరియు కార్పొరేట్ సిఎస్ఆర్ మధ్య సమర్థవంతమైన సమన్వయం ద్వారా సాధించబడిందని ఆయన అన్నారు.






# యువత ఫోన్‌లో... గ్రామం సమస్యల్లో

- మారుతున్న జీవన శైలి, మరుగున పడుతున్న సామాజిక బాధ్యత..!



**గోవిందరావుపేట, ఏప్రిల్ 21 ( డి డి 9 వార్త)**

యువత ఫోన్‌లో బిజీగా గడపడంతో ... గ్రామాలలోని సమస్యలను పట్టించుకునే వారే లేకుండా కనుమరుగు అవుతున్నారు. ఒకప్పుడు గ్రామ చౌరస్తాల్లో సాయంత్రం వేళ యువత సందడి కనిపించేది. చెట్టు నీడలో కూర్చొని గ్రామ సమస్యలపై చర్చలు, క్రీడా మైదానాల్లో కబడ్డీ-క్రికెట్ పోటీలు, పండుగల సమయంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే యువశక్తి... ఇవన్నీ ఇప్పుడు గత జ్ఞాపకాలుగా మారుతున్నాయా..?

ప్రస్తుతం పరిస్థితి చూస్తే, యువతలో ఎక్కువ మంది చేతిలో స్మార్ట్‌ఫోన్, కళ్లలో సోషల్ మీడియా ప్రపంచం. రియల్ లైఫ్ కంటే రీల్ లైఫ్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్న ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.

**గ్రామ సమస్యలు – చూసే వారు లేరు?**

గ్రామాల్లో డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, రోడ్ల దుస్థితి, నిరుద్యోగం వంటి అనేక సమస్యలు పేరుకుపోతున్నాయి. అయితే వీటిపై చర్చించడానికి, అధికారులను కలవడానికి, పరిష్కార మార్గాలు సూచించడానికి యువత ముందుకు రావడం తగ్గిందని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఒక్కప్పుడు యువకులు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండేవారు. ఇప్పుడు స్మార్ట్ ఫోన్లో రీల్స్‌లకే పరిమితమవుతున్నారు” అని గ్రామ పెద్దలు చెబుతున్నారు.

**సోషల్ మీడియా ప్రభావం**

సోషల్ మీడియా వేదికలు యువతకు వినోదం, సమాచారాన్ని అందిస్తున్నప్పటికీ, అవి అధిక వినియోగం వల్ల సామాజిక దూరాన్ని కూడా పెంచుతున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

రోజుకు గంటల తరబడి ఫోన్‌లో గడుపుతున్న యువతకు గ్రామ సమావేశాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు పెద్దగా ఆకర్షణీయంగా కనిపించడం లేదు.

గ్రామాభివృద్ధికి యువశక్తి అవసరం. యువతే మార్పుకు దారితీసే శక్తి. కానీ అదే యువత డిజిటల్ ప్రపంచంలో మునిగిపోతే, గ్రామ సమస్యలు ఎవరు పరిష్కరిస్తారు? పాఠశాలలు, కాలేజీలు, గ్రామ పెద్దలు యువతను సామాజిక బాధ్యత వైపు మళ్లించే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**పరిష్కార మార్గాలు**

యువత కోసం అవగాహన సదస్సులు నిర్వహించడం

గ్రామాభివృద్ధి కమిటీల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వడం

క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహించడం

సోషల్ మీడియాను గ్రామ సమస్యల పరిష్కార వేదికగా మలచడం.ఫోన్ వాడకం తప్పు కాదు. కానీ ఫోన్‌లోనే ప్రపంచం ముగిసిపోవడం సమాజానికి మంచిది కాదు.

యువత ఫోన్ నుంచి బయటకు వచ్చి గ్రామ అభివృద్ధి వైపు అడుగులు వేస్తేనే నిజమైన మార్పు సాధ్యం.

“రియల్ హీరో అవ్వాలంటే, రీల్ ప్రపంచం నుంచి రియల్ సమాజంలోకి రావాలి” - ఇదే పెద్దల సందేశం.

**నియంత్రణతో వాడితే మంచిది, లేకపోతే నష్టం.**

**సోమ మల్ల రెడ్డి, పస్రా గ్రామం**

యువతలో స్మార్ట్‌ఫోన్ వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. నియంత్రణతో వాడితే మంచిది లేకపోతే నష్టం. స్మార్ట్ ఫోన్ సమాచారం, విద్యకు ఉపయోగకరమైనప్పటికీ, అధిక వినియోగం వల్ల సమయం వృథా, చిన్న పిల్లలు స్మార్ట్ ఫోన్లో గేమ్లకు రీల్స్ ఆకర్షితులై మెదడుకు సంబంధించిన సమస్యలు కంటిచూపుపై ప్రభావంతో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. పిల్లలు స్మార్ట్ ఫోన్ల వినియోగంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి. లేకపోతే భారీ నష్టం తప్పదు.





# మేడేను విజయవంతం చేయాలి

- వనంపల్లి జైపాల్ రెడ్డి

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 21 డిడి 9 వార్త**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం(మేడే)ను విజయవంతంగా నిర్వహించాలని,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌స్‌ను రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు కాటేదాన్ రామ్ చరణ్ ఆయిల్ మిల్ చౌరస్తా వద్ద మరియు మైలార్ దేవ్‌పల్లి చౌరస్తాలో కార్మికులతో కలిసి మేడే గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల హక్కులు దెబ్బతింటున్నాయని ఆరోపించారు.కాటేదాన్, గగన్‌పహాడ్ తదితర ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారని,అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో ఉద్యోగ భద్రత తగ్గిపోవడం,కాంట్రాక్టర్ల ఆధిపత్యం పెరగడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు వరకు మేడేను పోరాట దినంగా నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఈ. సాయిలు, ఏ.రాజు,జాషువా, సురేష్, మనోజ్,శ్రీను,రమేష్, పరమేష్,కృష్ణ,మరియు కార్మికులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ సమ్మెకు టీఆర్‌పీ
# సంపూర్ణ మద్దతు

**జనగామ ఏప్రిల్ 21(డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీఆర్‌పీ జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటించారు. కార్మికుల న్యాయమైన 32 డిమాండ్లను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటాయని, జనగామ జిల్లాలో సమ్మెను విజయవంతం చేస్తామని తెలిపారు. ఆర్టీసీ కార్మికులు తీవ్ర ఒత్తిడిలో పనిచేస్తూ సంస్థను నిలబెడుతున్నారని, వారికి కనీస సౌకర్యాలు కూడా అందకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం మొండివైఖరి విడిచిపెట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ ముదిరాజ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్బులు మరియు తదితరులు పాల్గొన్నారు

# కాటేదాన్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

- హైడ్రా చర్యలను ఖండించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్
- అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని స్పష్టం

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 21 డిడి 9 వార్త**

రెండున్నర ఏండ్ల కాంగ్రెస్ పాలనపై రాష్ట్ర ప్రజలు విసుగు చెందారని, గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆలోచించి ఓట్లు వేయాలని ఎంత మొత్తుకున్నా ప్రజలు బిఆర్ఎస్ పార్టీని విస్మరించారని,మోసపోతే గోస పడతామని చెప్పిన ప్రజలు పట్టించుకోలేదని ఇప్పుడేమో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో ఉద్ఘాటించారు. రానున్న రెండేళ్లలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. అధికారంలోకి రాగానే హైడ్రాను రద్దు చేస్తామని సభలో ప్రసంగిస్తూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి రాగానే హైడ్రాను రద్దు చేసేందుకు మొదటి సంతకం చేస్తానని ప్రస్తావించిన సంగతి విధితమే,దీంతో

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాల మేరకు కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్,మైలార్ దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో

మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.



జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు అనుసంధానంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. హైడ్రా చర్యలపై స్పందించిన కేసీఆర్,పేదల ఇళ్ల కూల్చివేతలను తీవ్రంగా ఖండిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను రద్దు చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక వెంకటేష్, గుమ్మడి కుమార్ మాట్లాడుతూ..మూసీ సుందరీకరణ పేరుతో పేదల నివాసాలపై జరుగుతున్న చర్యలు ఆందోళనకరమని అభిప్రాయపడ్డారు.పేదల జీవనోపాధిపై ప్రభావం చూపే విధంగా జరుగుతున్న కూల్చివేతలను పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అలాగే,రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పేదల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ తరఫున కొనసాగుతున్న ఉద్యమాలకు విస్తృత మద్దతు లభిస్తోందని పేర్కొన్నారు.భవిష్యత్తులో పేదల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినియోగదారులకు, భారంగా కూరగాయల ధరలు

**గోవిందరావుపేట, ఏప్రిల్ 21 ( డి డి 9 వార్త)**

మార్కెట్లో కూరగాయల ధరలు అమాంతం పెరిగి వినియోగదారులకు భారంగా మారుతున్నాయి. టమోటా, ఉల్లిపాయ, పచ్చిమిర్చి వంటి నిత్యావసర కూరగాయల రేట్లు రోజురోజుకూ ఎగబాకుతుండటంతో సాధారణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారుల వివరాల ప్రకారం, ఎండల తీవ్రతతో పంటలు దెబ్బతినడం, సరఫరా తగ్గడం, రవాణా ఖర్చులు పెరగడం వంటి కారణాలతో ధరలు పెరిగినట్లు చెబుతున్నారు. కొన్ని మార్కెట్లలో టమోటా ధర కిలోకు రూ.50కు పైగా నమోదవుతుండగా, ఉల్లిపాయ ధరలు కూడా పెరుగుదల దిశగా పయనిస్తున్నాయి. ఇక గృహిణులు రోజువారీ వంట ఖర్చులను నియంత్రించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యతరగతి కుటుంబాలు ఈ ధరల భారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఎండాకాలం ముగిసేంతవరకు కూరగాయల ధరలు తగ్గే అవకాశాలు కనిపించడం లేదని ప్రజల్లో చర్చ కొనసాగుతోంది.





# మిషన్ భగీరథ లీకేజీ త్రాగునీరు వృధా...

**కన్నాయిగూడెం (డిడి9 వార్త)**

కన్నాయిగూడెం మండల కేంద్రంలో గల విద్యా వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) ముందు ప్రధాన పైపులైన్ లీకేజీ ఏర్పడి త్రాగునీరు రోడ్డుపైకి పొంగి పొర్లతు వృధా అవుతుంది. గృహాలకు వాడే మంచినీరు వృధా కావడంతో గృహాల వినియోగానికి మంచినీటి సమస్య ఏర్పడింది. ఇదిలా ఉండగా అక్కడ రోడ్ సైడ్ కాలువ బురదమయం అయి. ఎక్కువ నీరు వృధా కావడంతో దోమలు చేరె అవకాశం ఉంది. సంబంధిత అధికారికి పర్యవేక్షణ లేకనే ఇలా నీరు వృధా అవుతుంది. సంబంధిత అధికా ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ ఫలితం లేక పోయింది. మిషన్ భగీర అధికారి పర్యవేక్షణ లేక పోవడంతో సమస్య ఈ సమస్యకు మూల కారణం ఇప్పటికైనా సంబంధిత అధికారి పర్యవేక్షణ చేసి లీకేజ్ ని మరమ్మత్తు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు



# మక్కల రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది..

- రైతులు ఎవరు అధైర్యపడద్దు..
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం..
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..



**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 22:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో మక్కల కొనుగోలు కేంద్రంతో పాటు సింగిల్ విండో సెంటర్ ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్, స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..అనంతరం ఎమ్మెల్యే విజయ రమణ రావు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో తాత్కాలికంగా ఏర్పాటు చేసే కూరగాయల మార్కెట్ స్థలాన్ని మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది మరియు అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని రైతులెవరు నష్టపోవద్దని సంకల్పంతో కొనుగోలు చేపడుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. వేసంగి పంటను కొనుగోలు చేసి బాయిల్డ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఢిల్లీకి వెళ్లి సంబంధిత కేంద్ర మంత్రికి విన్నవించడం జరిగింది అన్నారు. రైస్ మిల్లులను అప్రమత్తం చేస్తున్నామన్నారు. మక్కలు వరి పండించిన రైతులెవరు అధైర్య పడవద్దని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కటింగ్ పేరుతో నిలుపు దోపిడి చేశారని 15 కిలోల నుండి 20 కిలోల వరకు కట్ చేసిన సందర్భాలు ఉన్నాయని అలాంటివి ఏవి లేకుండా నేడు ఐదు పసళ్ళు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేశామని తెలిపారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధంగా వరి ధాన్యానికి 15% తేమ శాతం, మొక్కలకు 14% మ్యాచర్ వచ్చేలా చూడాలని కోరారు. సంబంధిత జిల్లా కలెక్టర్ వ్యవసాయ సింగల్ విండో తదితర అధికారులు అందుబాటులో ఉన్నారని రైతులు ఎవరు ధైర్యపడవద్దని రైతులకు వడగళ్ల వానలు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని సంచులు కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే రైతుల వివిధ రకాల ధాన్యానికి సంబంధిత రేట్లను సూచించే పట్టికలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి దాన్యపు గింజలతో పాటు మక్కలను కొనుగోలు చేస్తామని ఆ బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణు, డీసీఓ శ్రీమాల, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కూర మల్ల రెడ్డి ,మున్సిపల్ చైర్మన్,నూగిల్ మల్లయ్య, డిఎం ఓ, ప్రవీణ్,మార్కెట్ డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.





# మహాకుంభాభిషేక ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారె...

**అశ్వరావుపేట:ఏప్రిల్21 (డిడి 9 వార్త)**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ఈనెల ఒకటో తారీకు నుంచి ఆరవ తారీకు వరకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారి పర్యవేక్షణలో నిర్వహించనున్న మహా కుంభాభిషేక కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమీక్షించారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్వహణ ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు

అనంతరం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఆలయ ప్రాంగణంలో మంజూరైన సిసి రోడ్ల పనులకు ఎమ్మెల్యే జారె



ఆదినారాయణ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# దేవునురి సతీష్ నేతృత్వంలో అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే

**జనగామ, ఏప్రిల్ 21 (డిడి 9 వార్త బ్యూరో):**

పోషణ పక్వాడ్ కార్యక్రమం భాగంగా ఎల్లంల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు ప్రోత్సాహం అందించే ఉద్దేశంతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ దేవునురి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ALMSC కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సతీష్, ICDS సూపర్వైజర్ స్వాతి, ANM హాఫిజా, టీచర్లు ఆశలత, పద్మ, అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులను అభినందించారు.



# రాజేంద్రనగర్,అత్తాపూర్‌లో ఆసరా కార్డుల పంపిణీ

- వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఆసరా పథకం ఎంతో ఉపయోగకరం
- డీపీఓ స్వాతి



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 21 డిడి 9 వార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్-19 అత్తాపూర్ సర్కిల్ పరిధిలో సీనియర్ సిటిజెన్స్‌కు ఆసరా కార్డుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు.వృద్ధుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న చర్యలలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.మొదటగా రాజేంద్రనగర్ సర్కిల్-19లో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 60 మంది సీనియర్ సిటిజెన్స్‌కు ఆసరా కార్డులు అందజేశారు. కార్డులు పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో డిపిఓ స్వాతి, సిఓ లక్ష్మణ్,ఆర్పీలు,సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.అలాగే అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ వార్డ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 20 మంది సీనియర్ సిటిజన్స్‌కు ఆసరా కార్డులు పంపిణీ చేశారు. అత్తాపూర్ డీసీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిపిఓ,సిఓ, వీఆర్పీలు,ఆర్పీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఆసరా పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.